ఘనంగా ప్రగతి కళాశాల 25వ వార్షికోత్సవం



విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని ప్రగతి జూనియర్ కళాశాల 25వ వార్షికోత్సవం కేపీహెచ్‌బీ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం ఎంతో ఉత్సాహంగా సాగింది. విద్యార్థుల నృత్యాలతో, ఆటపాటలతో సాగిన ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ రవీందర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫ్యాషన్ పరేడ్ కార్యక్రమానికే హైలెట్‌గా నిలిచింది. కార్యక్రమంలో ప్రగతి కళాశాలల డైరెక్టరు శ్రీధర్‌రావు, మురళీధరరావు, ప్రిన్సిపాల్ చెన్నయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లీకేజీ పనులను పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ బాబూరావు తదితరులు

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్‌లోని హబీబ్‌నగర్‌లో వర్షపు నీటి కాలువ పనులను మంగళవారం మాజీ కార్పొరేటర్ బాబురావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లీకేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు.

కూరగాయల ధరలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రైతు బజార్‌లో కూరగాయల ధరలు మంగళవారం 1 కిలోకి ఈ విధంగా ఉన్నాయి. టమాట 23, వంకాయ 28, బెండకాయ 37, పచ్చిమిర్చి 40, బజ్జిమిర్చి 45, కాకరకాయ 32, బీరకాయ 45, క్యాబేజి 15, బీన్స్ 45, క్యారెట్ 43, గోబిపువ్వు 25, దొండకాయ 40, చిక్కుడుకాయ 55, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 25, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీరా 18, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 50, మామిడికాయ 15–20, అరటికాయ 10 నుంచి 11, చామగడ్డ 23, ముల్లంగి 6 నుంచి 8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, మునగకాయలు 6 నుంచి 8, బొప్పాయి 40 ధరలు ఉన్నాయి.

కాళోజీ రచనలు స్ఫూర్తిదాయకం

జయంతి సందర్భంగా ఘన నివాళి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోనల్ ఏఎంసీ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాళోజీ కలం తెలంగాణ గళం అని, ఆయన రచనలు చాలా స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఎస్‌సీ చెన్నారెడ్డి, ఉప కమిషనర్లు గంగాధర్, సేవా ఇస్లావత్, చాముండేశ్వరి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మూసాపేట: పంచశీల స్కూలులో మంగళవారం ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళో నారాయణరావు జయంతిని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ బాబురావు ముఖ్య అతిథిగా హాజరై నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, పంచశీల పాఠశాలల అధినేత పంచశీల శ్రీనివాస్, నాయకులు సుశీల, భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

మూసాపేట: కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రోజా పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన రచనలు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పంచశీల స్కూల్‌లో..



నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

నాలా పరీవాహక ప్రాంతాల పరిశీలన

మోతీనగర్: సఫ్దార్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్ ప్రాంతాల్లోని నాలా పరీవాహక ప్రాంతాలను కార్పొరేటర్ సబిహాబేగం, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో నాలా ఎక్కువగా ప్రవహించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎస్‌ఎన్‌డీపీ రెండవ ఫేజ్‌లో పనులను త్వరగా మొదలు పెడితే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని కార్పొరేటర్ జోనల్ కమిషనర్‌కు వివరించారు. అనంతరం జోనల్ కమిషనర్ స్పందిస్తూ.. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాలా శుభ్రపరిచే పనులను వేగవంతం చేస్తామని, అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసి, తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఎన్‌డీపీ అధికారులు ఈఈ శ్రీనాథ్‌రెడ్డి, డీఈ రాజ్యలక్ష్మి, ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఈఈ చిన్నారెడ్డి, డీఈ శంకర్, ఏఈ రంజిత్, ఇరిగేషన్ అధికారులు ఏఈ లక్ష్మీనారాయణ, డివిజన్ కో ఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, హమీద్, సయ్యద్ రియాజ్ పాల్గొన్నారు.



నాలా పరీవాహక ప్రాంతాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం, అధికారులు

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ డివిజన్‌లో బుధవారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. వసంత్‌నగర్ సీసీ రోడ్డు, 6వ ఫేజు వాటర్ ట్యాంక్ వెనకాల సీసీ రోడ్డు, 6వ ఫేజ్ పీవీ నరసింహారావు పార్కు, వార్డు ఆఫీసు మరమ్మతులు, సీనియర్ సిటిజన్స్ బిల్డింగ్ ఎక్స్‌టెన్షన్ 3వ ఫేజులో, 5వ ఫేజ్ బ్రాండ్ ఫ్యాక్టరీ ఎదురుగా డివైడర్ పనులు, 9వ ఫేజ్ హెచ్‌ఐజీ పార్కు వద్ద సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వ్యర్థాల వెలికితీత

నేటి వరకు 500 టన్నుల తొలగింపు



మూసాపేట: కూకట్‌పల్లి ఐడీఎల్ రంగధాముని చెరువులో వినాయక విగ్రహ వ్యర్థాల వెలికితీత మంగళవారం కొనసాగింది. మొదటి రోజు నుంచి ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తున్నారు. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు సుమారు నాలుగు జేసీబీలతో పనులు కొనసాగుతున్నాయి. మంగవారం వరకు రెండు రోజుల్లో సుమారు 500 టన్నుల వ్యర్థాలను తొలగించినట్లు అధికారులు తెలిపారు.



చెరువు వద్ద తొలగిస్తున్న వినాయక విగ్రహాల వ్యర్థాలు

సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి

పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: ఆయా డివిజన్‌లలో సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ కాలనీ సమస్యలు, అభివృద్ధి పనులపై మంగళవారం కార్పొరేటర్ హమీద్ పటేల్ కాలనీవాసులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అసంపూర్తిగా మిగిలిన రోడ్లను పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. త్వరలోనే కాలనీలో పర్యటిస్తానని, అభివృద్ధి పనుల పూర్తికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ప్రగతి నగర్ కాలనీ అధ్యక్షులు తిరుపతి రావు, ఉపాధ్యక్షులు బాబురావు, కోశాధికారి రాము, జనరల్ సెక్రటరీ విజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరి ప్రేమ్‌రాజు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ హమీద్ పటేల్, కాలనీ వాసులు

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్



ఓల్డ్ బోయిన్‌పల్లి: అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. మంగళవారం ముస్లిం బస్తీలో వాటర్ వర్క్స్ మేనేజర్ యాదగిరితో కలిసి పర్యటించారు. ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. స్థానికంగా డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సరఫరాలో ఇబ్బందులను స్థానికులు వివరించారు. ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని జీహెచ్‌ఎంసీ ఎలక్ట్రికల్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, ప్రధాన కార్యదర్శి మేకల హరినాథ్, బుర్రి యాదగిరి, ఇలియాస్, వాజిద్‌బాయి, అజీమ్, మజీద్, అనుబాయి, మట్టి శ్రీనివాస్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వసతుల కల్పనకు కృషి

ఓల్డ్ బోయిన్‌పల్లి: డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ఎల్లవేళలా కృషి చేస్తానని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. మంగళవారం రూ. 8 లక్షల వ్యయంతో అలీ కాంప్లెక్స్ సమీపంలో సీసీ రోడ్డు పనులను జీహెచ్‌ఎంసీ అధికారులతో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌లో 90 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ ఆశా, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, నాయకులు కర్రె జంగయ్య, మైపాల్‌రెడ్డి, ఇర్ఫాన్, మేకల హరినాథ్, అన్వర్, షేక్ జీలాల్, సలీం, వాజిద్, ఇలియాజ్, ప్రకాశ్, జవాన్ రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

గర్భిణులకు ఉచిత వైద్య శిబిరం

మోతీనగర్: గర్భిణులు పౌష్టికాహారం తీసుకున్నట్లైతే శిశువు దృఢంగా, బలంగా జన్మిస్తాడని ప్రముఖ గైనకాలజిస్టు నీలిమ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మూసాపేట డివిజన్ పాండురంగనగర్‌లోని నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో గర్భిణులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



స్త్రీలకు వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రి వైద్యులు